# అమ్మవారి ఆశీస్సులతో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- పలుచోట్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఘట్‌కేసర్/కీసర, అక్టోబర్ 20 : పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ఆర్‌జీకేలో ఆదర్శ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో మంత్రి మల్లారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో బీఆర్ఎస్ అఖండ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్,కౌన్సిలర్లు,బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, బాలేశ్, ఎన్.శేఖర్ ముదిరాజ్, సామల బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

### కీసర, కరీంగూడ గ్రామాల్లో..

కీసర, కరీంగూడ గ్రామాల్లో నెలకొల్పిన మండపాల్లో దుర్గా మాతను శుక్రవారం ఉదయం మంత్రి చామకూర మల్లారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జే. సుధాకర్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కరీంగూడ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, కీసర సర్పంచ్ మాధురీవెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జంగయ్యయాదవ్, రమేశ్ గుప్త, శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కృష్ణానగర్‌కాలనీలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య తదితరులు

### తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్ : మంత్రి మల్లారెడ్డి

జవహర్‌నగర్ : తెలంగాణలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా అవతరించిందని, అమ్మవారి ఆశీస్సులతో బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తుందని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని కృష్ణానగర్‌కాలనీలో కొమ్మరాజుల వెంకటేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపంలో అమ్మవారికి మంత్రి మల్లారెడ్డి, మేయర్ కావ్య ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి, మేయర్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లావణ్యసతీష్‌గౌడ్, శ్రీవాణిశ్రీనివాస్‌రెడ్డి, సతీశ్‌కుమార్, కోఆప్షన్‌సభ్యురాలు శోభారెడ్డి, శైలేష్‌యాదవ్, శ్రీనివాస్, కుమార్,అశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు.

### 6 కిలోల గంజాయి పట్టివేత

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 20 : కీసర నుంచి శామీర్‌పేట్ దారిలో తిమ్మాయిపల్లి వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. గమనించిన ఓ యువకుడు తన ద్విచక్రవాహనాన్ని వదిలి పారిపోయాడు. పోలీసులు వెంటనే వెళ్లి ద్విచక్రవాహనాన్ని పరిశీలించగా 6 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ద్విచక్రవాహనం, రూ. 1.76 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.











